

NEW UPDATED EDITION
WITH CONVERSATIONS
TELUGU
SURE SUCCESS COURSE
8 Pages Self-Assessment Tool for English Fluency
New Attraction
V&S PUBLISHERS


కోట్లకొలది పాఠకుల పసందు
"రేపిడెక్స్®"
ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్
SURE SUCCESS COURSE
• సరళంగా ఇంగ్లీషు మాట్లాడటానికి ఒకే ఒక సాటిలేని కోర్స్
• సంపూర్ణంగా సంశోధించబడినది
• లెటర్ డ్రాఫ్టింగ్ కోసం విశేష పుటలు
Rapidex
English Speaking Course
Fluency
60 Minutes
TELUGU
New Attraction
Rapidex Fluency Kit
A FREE CD with its script in Pink Pages of the Book
V&S PUBLISHERS


Rapidex
English Speaking Course
60 Minutes
An interactive self-learning tutorial CD
Accent & fluency
TELUGU
Pronunciation Skills
Fluency in Speech
Emphasis on Phonetics
Conversational Skills
V&S PUBLISHERS
F-2/16, Ansari road, Daryaganj,
New Delhi-110002
☎ 23240026, 23240027 Fax: 011-23240028
E-mail: info@vspublishers.com
Website: www.vspublishers.com
This CD is a part of the book • Not for sale separately

# విషయ సూచిక (Contents)


పాఠము — పుట సంఖ్య

**మొదటి అభ్యాసము (1st Expedition)**

ఎలా ప్రారంభించాలి? 9
1. వాడుకలో అభినందన వాక్యాలు (Sentences of Greeting) 9
2. (i) ఇంగ్లీషులో ఆచార వ్యవహారాలు (Good Manners in English) 11
   (ii) నమ్రతా సూచక వాక్యాలు (Some Polite Phrases) 13
3. ఆశ్చర్యార్థకము (Exclamation) 15
4. (i) చిన్న చిన్న సంభాషణలు (Phrases) 17
   (ii) ఆజ్ఞా వాచక వాక్యాలు (Sentences of Command/Order) 18
5. వర్తమాన కాలము (Present Tense) 19
6. భూతకాలము (Past Tense) 22
7. భవిష్యత్కాలము (Future Tense) 25
8. కొన్ని ముఖ్యమయిన సహాయక క్రియలు (Some Important Helping Verbs) 27
9. ఆజ్ఞావాచక మరియు ప్రార్థనా వాక్యాలు (Sentences of Order and Request) 29
10. అభ్యాస పట్టికలు (Drill Tables) 32

**రెండవ అభ్యాసము (2nd Expedition)**

11. రోమన్ లిపిలో వర్ణమాల (Alphabet) 37
12. ఇంగ్లీషులో అచ్చులు, హల్లులు (Vowels & Consonants) 39
13. ఇంగ్లీషు ఉచ్చారణ (English Pronunciation) 41
14. ఇంగ్లీషు హల్లుల ఉచ్చారణ (Pronunciation of Consonants) 45
15. పదాలలో అనుచ్చారిత అక్షరములు (Silent Letters in Words) 48
16. ప్రశ్నార్థక వాక్య రచనలో What, Who, How ప్రయోగించుట 50
17. ప్రశ్నావాచక రచనలో Which, When, Where, Why ప్రయోగించుట 53
18. ప్రశ్నావాచక వాక్యాలు-రచన (Miscellaneous) 55
19. వ్యతిరేకార్థక వాక్యాలు (Negative Sentences) 58
20. అభ్యాసము (Exercises) 61

**మూడవ అభ్యాసము (3rd Expedition)**

21. సర్వనామ పదాల ప్రయోగము (He, She, It, Its, This, That, You, I, Each, None, A, An, The) 65
22. స్థాన సూచక (Platial) పదాలతో తయారయిన వాక్యాలు (Use of prepositions—on, at, into, in, of, to, by, with, besides, beside, between, among, over) 68
23. (i) వాక్యాలలో పూరక పదాలు (Co-relatives) 70
    (ii) కాల సూచక వాక్యాలు (Temporals) (Uses of—in, within, on, at, before, after, from, to, till, for, how long, yet, about, by, when, while, until) 71
24. (i) క్రియా పదాలు మొ॥వాటితో అవసరమైన Prepositions ను వాడటం (Uses of—from, by, with, in, of, into, against, on, over, about) 73
    (ii) Phrase Prepositions 75
25. కర్తరి మరియు కర్మణి ప్రయోగములు (Active and Passive Voice) 77
26. వాక్య పరివర్తన (Transformation of Sentences) 80
27. (i) లెక్కింపదగిన, ద్రవ్య సూచక పదాలు (Countable Words) 83
    (ii) లెక్కింప దగని వాక్యాలు (Uncountable Words) 83
    (iii) నొక్కి చెప్పటం (The Emphasis) 84
28. వివిధ ప్రయోగాలు (Miscellaneous Uses) 85
29. (i) గణన మరియు-రాశి వాచక వాక్యాలు (Sentences of Countables and Uncountables) 87
    (ii) జాతీయములు (Idiomatic Sentences) 88
30. అభ్యాస పట్టికలు (Drill Tables) 89

**నాలుగవ అభ్యాసము (4th Expedition)**

31. (i) ఆహ్వానము (Invitation) 96
    (ii) కలవటం సెలవు తీసుకోవటం (Meeting and Parting) 97
    (iii) కృతజ్ఞత (Sentences of Gratitude) 98
    (iv) అభినందనలు, శుభాకాంక్షలు (Sentences of Congratulations and good wishes) 98
    (v) వివిధ వాక్యాల నిర్మాణం (Miscellaneous Sentences) 98
32. (i) తిరస్కృతి (Sentences of Refusal) 100
    (ii) విశ్వసించుట (Sentences of Believing) 100
    (iii) విజ్ఞప్తి (Sentences of Request) 100
33. ఆహారము (Sentences Relating to Meals) 102
34. (i) కాలము (Sentences of Time) 104
    (ii) అనుమతి (Sentences of Permission) 105
35. ఆదేశము/ఆజ్ఞ-1 (Instruction/Order-1) 107
36. ఆదేశము/ఆజ్ఞ-2 (Instruction/Order-2) 109
37. (i) ప్రోత్సాహము (Sentences of Encouragement) 111
    (ii) సముదాయింపు (Sentences of Consolation) 111
    (iii) కోపము (Sentences of Annoyance) 112
    (iv) వాత్సల్యము (Sentences of Affection) 112
38. (i) నిషేధము (Sentences of Negation) 113
    (ii) సమ్మతి (Sentences of Consent) 114
    (iii) విచారము (Sentences of Sadness) 114
39. (i) దెబ్బలాట (Sentences Relating to Quarrel) 115
    (ii) క్షమాపణ (Sentences of Apologies) 115
    (iii) కోపము (Sentences of Anger) 116
40. అభ్యాసము (Exercises) 118

పాఠము — పుట సంఖ్య

**ఐదవ అభ్యాసము (5th Expedition)**

41. ఇంటిలో (At Home) 120
42. (i) ఇంటి వెలుపల (Out of Home) 123
    (ii) నౌకరుతో (Servant) 123
43. కలుసుకున్నప్పుడు (On Meeting) 125
44. (i) కొనుగోలు (Shopping) 127
    (ii) మనుషులు/వస్తువులు వివరణ (Describing People/Things) 128
45. అధ్యయనము (Study) 130
46. ఆరోగ్యము-A (Health-A) 133
47. (i) ఆరోగ్యము-B (Health-B)/వాతావరణము (Weather) 135
48. (i) జీవ-జంతువులు (Animals) 137
    (ii) క్రీడలు (Games) 138
49. (i) వ్యక్తి, వయస్సు (Person and Age) 140
    (ii) శీలము (Character) 140
    (iii) దుస్తులు (Dress) 141
50. అభ్యాసము (Exercises) 143

**ఆరవ అభ్యాసము (6th Expedition)**

51. (i) సభ్యత/శిష్టాచారము (Etiquette) 146
    (ii) సంకేతాలు/హెచ్చరికలు (Signals) 147
52. (i) కార్యాలయము (Office) 149
    (ii) వస్తువులు (Things) 150
53. (i) న్యాయశాస్త్రము (Law) 152
    (ii) రేడియో/టి.వి./పోస్టాఫీసు (Radio/T.V./Post Office) 153
54. ప్రయాణము (Travel) 155
55. (i) మనోరంజనము (Recreation) 157
    (ii) చేయరానివి (Don'ts) 157
    (iii) చేయదగినవి (Do's) 158
56. (i) లావాదేవీలు (Dealings) 159
    (ii) వ్యాపారము (Business) 160
57. (i) నీతి వాక్యాలు (Sayings) 161
    (ii) కొన్ని ఇతర విషయాలు (Miscellaneous Sentences) 161
58. (i) వివాహ సమావేశము (Attending a Wedding) 163
    (ii) సినిమాలో (In the Cinema) 163
    (iii) క్రీడా మైదానంలో (On the Playground) 163
    (iv) పర్యటన కార్యాలయంలో (In the Tourist Office) 164
    (v) హోటలులో (In the Hotel) 164
    (vi) పని మనిషితో (With the Servant) 164
    (vii) డాక్టరుతో (With the Doctor) 164
    (viii) వివిధ సంభాషణలు (General Topics) 165
59. (i) జాతీయములు (Idioms) 168
    (ii) లోకోక్తులు (Proverbs) 169
60. అభ్యాసము (Exercises) 171
61. ర్యాపిడెక్స్‌లో ఉచ్చారణ (Pronunciation in Rapidex) 174

పాఠము — పుట సంఖ్య

**తెలుగు-ఇంగ్లీష్ సంభాషణము (Conversation)**

1. ఆదర్శ సంభాషణలను అలవర్చుకునేందుకు మార్గాలు (The Ways to be Good Conversationalists) 175
2. పరిచయం: మీ పరిచయం లేక ఇతరులతో (Introducing Self and Others) 177
3. తల్లి, కుమారుడు (Mother and Son) 178
4. ఒక విద్యార్థితో సంభాషణ (Talking to a Student) 180
5. వెళ్ళడానికి తయారీ (Getting Ready to Go) 181
6. దారి అడగటం (Asking the Way) 183
7. రోగి గురించి తెలుసుకోవడం (Inquiry about a Patient) 184
8. డాక్టరుతో మాటలు (Talking to a Doctor) 185
9. జనరల్ స్టోరులో (At the General Store) 186
10. పారితోషికం కొనుగోలు (Buying a Present) 187
11. మనోరంజనం: సినిమా, టి.వి. ప్రోగ్రాముల గురించి తెలుసుకోవడం (Entertainment: Discussing Movies and T.V. Programmes) 189
12. అతిథి సత్కారం (Entertaining a Guest) 190
13. జన్మదిన పార్టీలో (A Birthday Party) 193
14. బస్ స్టాపులో (At the Bus Stop) 195
15. రైలు స్టేషనులో (At the Railway Station) 196
16. టికెట్లు అమ్మే కిటికీ దగ్గర (At the Ticket Window) 196
17. ప్లాట్‌ఫారంమీద (At the Platform) 196
18. ఒక పార్టీలో (In a Party) 197
19. ఫోనులో మాటలు (Talking on the Phone) 200
20. కేంపస్‌లో మొదటి రోజు (First Day in the Campus) 204
21. ఒక బాలుడు బాలికతో సంభాషణ (A Boy Talks to a Girl) 205
22. హోటల్లో రూము బుకింగ్ (Booking a Room in a Hotel) 208
23. పిల్లల దాఖలు కోసం ఇంటర్వ్యూ (An Interview for the Child's Admission) 209
24. క్లాసు టీచరుతో (With the Class Teacher) 211
25. ఫిర్యాదులు (Complaints) 212
    (i) కరెంటు పోయినప్పుడు (Electricity Failure) 212
    (ii) టెలిఫోను చెడినప్పుడు (Telephone Disorder) 212
    (iii) మెషను చెడిపోయినప్పుడు ఫిర్యాదులు (Complaining about a Faulty Gadget) 213
    (iv) దైనందిన సమస్యల గురించి ఫిర్యాదులు (Complaining about Things in General) 214
26. భావి వరుడి గురించి తెలుసుకోవడం (Inquiring about the Prospective Bridegroom) 215
27. వివాహ సంబంధిత మాటలు (Marriage Negotiation) 217
    (i) అబ్బాయి లేక అమ్మాయి తల్లిదండ్రుల మధ్య మొదటి పరిచయం (First Meeting between the Boy's and the Girl's Parents) 217
    (ii) అబ్బాయి అమ్మాయిని కలుసుకున్నప్పుడు (The Boy Meets the Girl) 221
28. ఉద్యోగ సంబంధిత మాటలు (Talking About Careers) 224
    (i) సేల్స్, మార్కెటింగు (Sales and Marketing) 224
    (ii) పత్రికా సంపాదకత్వం (Journalism) 225
    (iii) కంప్యూటర్లు (Computers) 227
29. అద్దె ఇంటి కోసం ప్రాపర్టీ డీలర్‌తో మాటలు (Talking to a Property Dealer for Renting a Flat) 228

# 1 మొదటి రోజు
# st Day



**మొదటి అధ్యాయము (1st Expedition)**

రండి, ఇది మొదటి రోజు! అభినందనంతో ప్రారంభిద్దాం. మనం ఒకరినొకరు కలిసినప్పుడు నమస్కారం చేస్తాము. ముస్లిం సోదరులయితే, 'సలామ్ వ అలేకుం' అంటారు. సిక్కులయితే 'సత్ శ్రీ అకాల్' అంటారు. అయితే ఆంగ్లంలో అలా కాదు. ఆంగ్లంలో ఏ సమయానికి ఆ సమయంలో విభిన్న పదాలతో అభివాదనం చేయడం పరిపాటి. దీనిని ముందు నేర్చుకుందాం.

## సంభాషణలో అభివందన వాక్యాలు

మనకంటే పెద్దలు, బంధువులు, ఉన్నత స్థానంలో ఉన్న అధికారులతో
*ఉదయం మొదలు మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు*

1. నమస్కారమండీ, తాతగారూ! — **Good morning,** Grandpa! గుడ్ మార్నింగ్, గ్రాండ్‌పా!
2. నమస్కారమండీ, నాన్నగారూ! — Good morning, Dad! గుడ్ మార్నింగ్, డాడ్!
3. నమస్కారం అయ్యా! — Good morning, Sir! గుడ్ మార్నింగ్, సర్!

*మధ్యాహ్నం పన్నెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు*

4. నమస్కారమండీ, మామ్మగారూ! — **Good afternoon,** Grandma! గుడ్ ఆఫ్టర్‌నూన్, గ్రాండ్‌మా!
5. నమస్కారం, అమ్మా! — Good afternoon, Mummy! గుడ్ ఆఫ్టర్‌నూన్, మమ్మీ!
6. నమస్కారం అమ్మాయి! — Good afternoon, dear! గుడ్ ఆఫ్టర్‌నూన్, డియర్.

*సాయంత్రం ఐదు గంటలు దాటాక*

7. నమస్కారం, మామయ్యగారూ! — **Good evening,** Uncle! గుడ్ ఈవినింగ్, అంకుల్!
8. నమస్కారం, అత్తయ్యగారూ! — Good evening, Auntie! గుడ్ ఈవినింగ్, ఆంటీ!
9. నమస్కారం, బాబూ! — Good evening, dear! గుడ్ ఈవినింగ్, డియర్!

*రాత్రి పడుకోబోయే ముందు*

10. శుభరాత్రి! — **Good night!** గుడ్ నైట్!
**Sweet dreams, darling!** స్వీట్ డ్రీమ్స్, డార్లింగ్!

*పగలు ఏ సమయంలోనైనా*

11. మంచిది వెళ్ళొస్తానండి! — Good day to you, Sir! గుడ్ డే టు యు, సర్!

*ఎవరినైనా కలిసినప్పుడు*

12. మిమ్మల్ని కలిసినందుకు చాలా సంతోషంగా ఉంది! — Pleased to meet you! ప్లీజ్డ్ టు మీట్ యు!

*ఏ సమయంలోనైనా* **(Informal greetings)** *మీ మిత్రులు లేక సమాన హోదా గల వారితో*

1. హాయ్ సిమి! — **Hi** Simi! హాయ్ సిమి!
2. హాయ్ అంకుర్! — Hi Ankur! హాయ్ అంకుర్!
3. హలో అంకుల్! — **Hello** Uncle! హలో అంకుల్!
4. హలో నిషా! — Hello Nisha! హలో నిషా!
5. హలో కుష్! — Hello Kush! హలో కుష్!
6. హలో శ్రీమతి మెహ్రా! — Hello Mrs. Mehra! హలో మిసెస్ మెహ్రా!

**Note:** మర్యాదలతో పని లేని పెద్దలను 'హలో' లేక 'హాయ్' అని కూడా పలుకరించవచ్చు.

# 2 రెండవ రోజు
# 2nd Day



## ఇంగ్లీషులో ఆచార వ్యవహారాలు (Good Manners in English)

ఆంగ్లేయులు సంభాషణలో వ్యవహారంలో మర్యాదను పాటిస్తారు. మాటి మాటికి వినయసూచకములయిన కొన్ని పదాలను వారు సంభాషణలో ప్రయోగిస్తారు. ప్రతి విషయాన్ని అభివ్యక్తీకరించడానికి విశిష్టమైన పద్ధతి ఉంది. ఏ మాటను ఏ విధంగా పలకాలి, ఎటువంటి పదాలను వాడాలి మొదలైన కొన్ని ముఖ్య విషయాలను గురించి ఈ పాఠంలో వివరించాము.

**A**

తెలుగులో లాగా ఆంగ్లంలో ప్రతి పేరుకు 'గారు' చేర్చే అలవాటు లేదు. 'మీరు' అనే మర్యాదా సూచక పదం కూడా లేదు. అలాగే 'నేను' అనే పదం బదులు 'మేము' వాడకూడదు. ఇంగ్లీషు విచిత్రమయిన భాష. తండ్రితో మాట్లాడేటప్పుడు కూడా 'నీవు' (You యు) అని ప్రయోగం చేయవచ్చు.

అలాగని ఆంగ్ల భాషలో మర్యాదా సూచక పదాలు లేవని కాదు. గారు అని వారు అని బహువచనం ఆంగ్లంలో వాడకపో వచ్చు కానీ ఇంగ్లీషులో మాటి మాటికీ మర్యాదాసూచక పదాలను వాడటం పరిపాటి. సహజమైన ఆంగ్లం నేర్చుకునేందుకు ఈ విషయం గుర్తుంచుకోవాలి.

BookGanga.com

ఆంగ్లంలో ఈ పదాలను గుర్తుంచుకోండి. ఈ పదాలలో ఇంగ్లీషువారి శిష్టాచారం నిండి వుంది. ఆంగ్లంలో వీటికి మహత్వ పూర్వకమైన పదాలు ఉన్నాయి :-

1. Please ప్లీజ్
2. Thanks థేంక్స్
3. Welcome వెల్‌కమ్
4. Kindly కైండ్లీ
5. Allow me అలవ్ మి
6. After you ఆఫ్టర్ యు
7. Sorry సారీ
8. Excuse me ఎక్స్‌క్యూజ్ మి
9. Pardon పార్డన్
10. That is alright దట్ ఈస్ ఆల్‌రైట్.
11. It's my pleasure ఇట్స్ మై ప్లెషర్.

**1.** ఎవరి దగ్గరయినా మీరు పెన్ తీసుకోవాలని అనుకున్నా, ఒక గ్లాసు మంచి నీళ్ళు అడగాలని అనుకున్నా, టైమ్ ఎంతయిందని అడగవలసివచ్చినా లేదా ఎవరికయినా 'సరే' అని సమాధానం చెప్పవలసి వచ్చినా **Please** అనే పదాన్ని వాడాలి. మీరు కేవలం **Please** లేక **Kindly** -అని అన్నా సరిపోతుంది. Please వంటి అర్థం వచ్చే ఏ పదాన్నయినా మీరు ఉపయోగించకపోవటం 'అసభ్యత' అవుతుంది. తెలుగులో 'మీరు' ఉపయోగిస్తాం:

1. కాస్త మీ పెన్ ఇవ్వండి. 2. ఒక గ్లాసు మంచినీళ్ళు కావాలి. 3. టైము ఎంతయింది? 4. అలాగే, తాగేస్తాను.

తెలుగులో అడిగినట్లు ఇంగ్లీషులో కూడా దిగువ తెలిపిన విధంగా మాట్లాడితే ఇంగ్లీషు బాగా తెలిసినవారు, ఈ మాటలను వింటే ఎవరో సభ్యత తెలియనివారు, శిష్టాచారం తెలియనివారు విదేశీయులని అనుకుంటారు.

1. Give me your pen. గివ్ మి యువర్ పెన్.
2. Give me a glass of water. గివ్ మి ఎ గ్లాస్ ఆఫ్ వాటర్.
3. What is the time? వాట్ ఈజ్ ద టైమ్?
4. Yes, I will drink it. ఎస్, ఐ విల్ డ్రింక్ ఇట్.

మీరు ఈ విధంగా మాట్లాడితే :-

1. May I have your pen, please? మే ఐ హావ్ యువర్ పెన్, ప్లీజ్?
2. A glass of water, please. ఎ గ్లాస్ ఆఫ్ వాటర్, ప్లీజ్?
3. Time please? టైమ్ ప్లీజ్?
4. Yes, please. ఎస్, ప్లీజ్.

లేక దిగువ తెలిపిన విధంగా వాక్యాలు పలికినా మీకు సభ్యత తెలుసనుకుంటారు :-

1. May I borrow your pen, please? మే ఐ బారో యువర్ పెన్, ప్లీజ్?
2. Give me a glass of water, please. గివ్ మి ఎ గ్లాస్ ఆఫ్ వాటర్, ప్లీజ్?
3. What is the time, please? వాట్ ఈజ్ ద టైమ్, ప్లీజ్?

**2.** (a) ఎవరయినా మీకొక చిన్న పని చేసిపెట్టారనుకోండి. ఉదాహరణకు మీరు ఎవరినయినా టైము అడిగినా, ఇంటి అడ్రసు అడిగినా, వారు జవాబు చెప్పినప్పుడు, లేక ఇంక దేనికయినా సహాయం చేసినప్పుడు వారితో Thank you (థేంక్ యు) అనటం మరిచిపోవద్దు. మీరు Thanks (థేంక్స్) అని కూడా అనవచ్చు. మీరు ఎక్కువ కృతజ్ఞత ప్రకటించదలిస్తే, ఇలా అనండి :-

**Many many thanks to you.** మెనీ మెనీ థేంక్స్ టు యు. లేదా

Thank you very much. థేంక్ యు వెరి మచ్.

(b) ఎవరయినా మిమ్మలను మరికొంత తీసుకోవలసిందిగా కోరినప్పుడు మీరు వద్దనుకుంటే తెలుగులో అన్నట్టు 'ఇక నాకు వద్దు' I don't want to take more. (ఐ డోంట్ వాంట్ టు టేక్ మోర్) అనవద్దు. క్లుప్తంగా **No, thanks** నో, థేంక్స్ అనండి.

**3.** ఎవరికయినా మీరు చిన్న సహాయం చేసి ఉంటే, వారు మీతో 'Thank you' అంటారు. ఆంగ్లంలో అంతటితో మాట పూర్తయిపోదు. 'Thanks' అన్న మాట వినేసి మాట్లాడకుండా ఉండిపోతే మీకు సభ్యత తెలియదని అనుకుంటారు. దానికి మీరు బదులు చెప్పాలి.

**It's* all right.** ఇట్స్ ఆల్ రైట్, (దానికేముందిలెండి).

లేక 1. No mention. నో మెన్షన్, (అదేమంత పెద్ద పనండి).

లేక 2. It's fine. ఇట్స్ ఫైన్. (బాగుంది).

లేక 3. My pleasure. మై ప్లెషర్. (నా సంతోషము).

లేక 4. Welcome/you're welcome. వెల్‌కమ్/యుఆర్ వెల్‌కమ్ (సుస్వాగతం/మరో అవకాశం ఇవ్వండి).

పై ఐదింటిలో ఆఖరుది మిక్కిలి మర్యాద సూచకము. అయినా, నాలుగు వాక్యాలు కూడా బాగా వాడుకలో ఉన్నాయి.

BookGanga.com

**4.** ఎవరయినా మిమ్మలను ఏదయినా వస్తువు అడిగినప్పుడు దాన్ని ఇవ్వాలని మీరనుకుంటే 'తీసుకోండి, దానికేమిటి?' అంటారు. అయితే అంగ్లంలో 'Take it' (టేక్ ఇట్) అంటే మీకు శిష్టాచారాలు తెలియవని అనుకుంటారు. అందువలన మీరు- **Yes, you are welcome.** (ఎస్, యు ఆర్ వెల్‌కమ్) లేక **With great pleasure.** (విత్ గ్రేట్ ప్లెజర్.) అనాలి.

**5.** మీరు ఎవరికయినా ఏదయినా చిన్న సహాయం చేయాలని అనుకుంటే అంగ్లంలో దానికి ఒక మాట వాడాతారు. ఒక మహిళ దగ్గర వున్న బరువును మీరు తీసుకోవాలనుకున్నా, ఎవరయినా పెద్దవారి వద్ద ఏదయినా బరువు ఉంటే మీరంటారు - **Allow me.** (ఎలవ్ మీ) **May I help you?** (మే ఐ హెల్ప్ యు). నాకు అవకాశమివ్వండి. లేక నన్నా పని చేయనివ్వండి అని. లేకపోతే ఏ షోరూములోనయినా, ప్రదర్శనశాలలోనయినా పనిచేస్తున్నప్పుడు సందర్శకుల దృష్టినాకర్షించడానికి **May I help you** (మే ఐ హేల్ప్ యు) అనవచ్చును.

**6.** ఎవరయినా మహిళకు, వయసు మళ్ళిన వారికి దారి వదలి 'మీరు వెళ్ళండి' అంటాము. ఆంగ్లంలో **'First you'** (ఫస్ట్ యు) అంటే బాగుండదు. ఆంగ్లంలో, **'After you'** (ఆఫ్టర్ యు) అనాలి.

**7.** ఆంగ్లంలో చీటికి మాటికి విచారం వ్యక్తపరుస్తారు. మనం కూడా తెలుగులో క్షమించాలి అంటాము. అయితే, ఎప్పుడు? ఏదయినా పెద్ద పొరపాటు జరిగితే, ఒక సమయానికి వస్తామని ఆలస్యం చేసినా లేదా వస్తామని రాకపోయినా మీరు క్షమాపణ కోరుతారు. అయితే ఆంగ్లంలో ప్రతి చిన్న సందర్భంలో **Sorry** (సారీ), **Excuse me** (ఎక్స్‌క్యూజ్ మీ), **Pardon** (పార్డన్) వంటి పదాలు వాడుతారు.

(a) ఎవరికన్నా మీ చేయి తగిలినా, పొరపాటున ఢీకొన్నా, మీరు వెంటనే - **Sorry** (సారీ) అనాలి.

(b) దారిలో ఇద్దరు నిలబడి మాట్లాడుతున్నప్పుడు మీరు వారి మధ్య నుండి వెళ్ళవలసి వస్తే, అప్పుడు మీరు -**'Excuse me'** (ఎక్స్‌క్యూస్ మీ) అనాలి. నలుగురిలో నుండి లేచి వేరే పని మీద వెళ్ళవలసివస్తే మీరు నిశ్శబ్దంగా లేచి వెళ్ళిపోకుండా **'Excuse me'.** అనాలి. ఎవరి దృష్టినైనా ఆకర్షించదలిస్తే **Excuse me** చెప్పిన తర్వాత మీరు చెప్పవలసిన మాట చెప్పవచ్చు.

---

*ఇంగ్లీషు శబ్దాలలో సంక్షిప్తరూపం short forms (షార్ట్ ఫార్మ్స్) It is ఇట్ ఈస్ It's ఇట్స్ You are ఆర్ యు you're యువార్ అని పలికే సంక్షిప్తాక్షరాలు చాలా వాడుకలో ఉన్నాయి. వాటి మూల శబ్దాలను కూడా తెలుసుకోవాలి. అలాంటి కొన్ని పదాలు క్రింద ఉన్నాయి :-

| | |
|---|---|
| I am — I'm | He is — He's |
| I have — I've | She is — She's |
| We are — We're | Is not/are not — Isn't/aren't. |

ఈ వాక్యాల ప్రయోగంతో సంభాషణలో వేగం, సహజత ఏర్పడతాయి.

(c) మీరు టెలిఫోనులోనో, ఎదురుగానో ఎవరితోనయినా మాట్లాడుతున్నా మీకు మాట సరిగా వినబడకపోతే మీరు గట్టిగా మాట్లాడండి. వినిపించటంలేదు. Speak loudly! I cannot hear anything. అనేకంటే ఆంగ్లంలో ఒక్క మాట అనండి **'Pardon'** (పార్డన్) లేదా **I beg your pardon** (ఐ బెగ్ యువర్ పార్డన్). దీనితో ఎదుటి వ్యక్తికి, అర్థమవుతుంది, మీకు వారి మాట వినబడటం లేదని.

(d) ఎవరినయినా కలవడానికి వెళితే, గదిలో ఎవరయినా కూర్చొని ఉంటే, ఏదయినా సంకేతం చేసిన తర్వాత లోపలికి వెళ్ళాలి. తెలుగులో - లోపలికి రావచ్చాండి? లేక ఆంగ్లంలో **May I come in, please?** (మే ఐ కమ్ ఇన్, ప్లీజ్?) అంటారు. ఎదుటి వారు జవాబుగా **Yes, please come in** (ఎస్, ప్లీజ్ కమ్ ఇన్) లేదా **With great pleasure** (విత్ గ్రేట్ ప్లెజర్) లేదా **Of course** (అఫ్ కోర్స్) అని ఆమోదం తెలుపుతారు.

ఆంగ్లంలో ఆచారవ్యవహారాలు ఇలా వుంటాయి. ఇలాంటి నమ్రతాసూచక వాక్యాలతో ఆంగ్లాన్ని మీరు మెరుగుపరచుకోవాలి.

## B

### నమ్రతా సూచక వాక్యాలు (Some Polite Phrases)

| | |
|---|---|
| 1. ఆ రోజు మీతో కలుసుకుంటానని చెప్పాను. కాని రాలేకపోయాను, నన్ను క్షమించండి. | I'm sorry, I couldn't make it that day. ఐ యామ్ సారీ, ఐ కుడెంట్ మేక్ ఇట్ దట్ డే. |
| 2. సమయానికి రాలేకపోయినందుకు నన్ను క్షమించండి. | I'm sorry, I couldn't make it in time. ఐయామ్ సారీ, ఐ కుడెంట్ మేక్ ఇట్ ఇన్ టైమ్. |
| **3. ఆలస్యంగా వచ్చినందుకు క్షమించాలి.** | **I'm sorry, I got a little late. ఐయామ్ సారీ, ఐ గాట్ ఎ లిటిల్ లేట్.** |
| 4. నా తరఫున క్షమాపణ చెప్పండి. | Please convey my apologies. ప్లీజ్ కన్వే మై అపాలజీస్. |
| 5. అలా పొరపాటయిపోయింది, క్షమించండి. | It was all by mistake. Please excuse me. ఇట్ వాస్ ఆల్ బై మిస్టేక్, ప్లీజ్ ఎక్స్‌క్యూజ్ మీ. |
| 6. పొరపాటుకు చింతిస్తున్నాను. | I'm very sorry. ఐ యామ్ వెరీ సారీ. |
| 7. మీ పనికి అంతరాయం కలిగించినందుకు క్షమించాలి. | Sorry to have disturbed you. సారీ టు హావ్ డిస్టర్బ్‌డ్‌యు. |
| **8. మన్నించాలి.** | **I beg your pardon. ఐ బెగ్ యువర్ పార్డన్.** |
| 9. అనుమతిస్తే మీతో చెబుతాను. | Allow me to say. అలవ్ మీ టు సే. |
| **10. దయచేసి సావధానంగా వినండి.** | **May I have your attention, please? మే ఐ హావ్ యువర్ అటెన్షన్, ప్లీజ్?** |
| 11. ఇది మీదే అనుకోండి. | It's all yours. ఇట్స్ ఆల్ యువర్స్. |
| 12. నన్ను మాట్లాడటానికి అనుమతిస్తారా? | Will you please permit me to speak? విల్ యు ప్లీజ్ పర్మిట్ మి టు స్పీక్? |
| 13. మీకు సహాయపడనివ్వండి. | Let me also help you. లెట్ మి ఆల్సో హెల్ప్ యు. |
| 14. దయచేసి కొంచెం సర్దుకుంటారా? | Will you please move a bit? విల్ యు ప్లీజ్ మూవ్ ఎ బిట్? |
| 15. దయచేసి కొంచెం నెమ్మదిగా మాట్లాడుతారా? | Will you please speak slowly? విల్ యు ప్లీజ్ స్పీక్ స్లోలీ? |
| 16. దయతో కాస్త నెమ్మదిగా మాట్లాడుతారా? | Will you mind speaking a bit softly, please? విల్ యు మైండ్ స్పీకింగ్ ఎ బిట్ సాఫ్ట్‌లీ, ప్లీజ్? |
| 17. దయచేసి నన్ను కూర్చోనిస్తారా? | Will you please let me sit? విల్ యు ప్లీజ్ లెట్ మి సిట్? |
| 18. మీరు నా కోసం కాస్త సమయాన్ని ఖర్చు చేస్తారా? | Could you spare a few moments for me? కుడ్ యు స్పేర్ ఎ ఫ్యూ మూమెంట్స్ ఫర్ మి? |
| 19. మీ ఇష్టం. | As you please. యాస్ యు ప్లీజ్. |
| 20. దయతో మీరు విశ్రాంతిగా కూర్చోండి. | Please make yourself comfortable. ప్లీజ్ మేక్ యువర్‌సెల్ఫ్ కంఫర్టబుల్. |
| 21. అసౌకర్యానికి క్షమించండి. | Sorry for the inconvenience. సారీ ఫార్ ది ఇన్‌కన్వీనియన్స్. |

BookGanga.com

# 3 మూడవ రోజు
# 3rd Day



### ఆశ్చర్యార్థక పదాలు (Exclamation)

ఆంగ్ల భాష చాలా భావపూరితమైన భాష. ఈ భాషలో చిన్న మాటలు కూడా ఎంతో అర్థవంతంగా ఉంటాయి. మాటల్లో ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని, దుఃఖాన్ని, మరి కొన్ని భావనలను చిన్న చిన్న మాటలలో వాడటం అలవాటు. వీటిని అభ్యసించి, సందర్భాన్నిబట్టి ఆ పదాలను వాడండి. వీటి వలన మీ ఆంగ్ల భాష స్వాభావికంగా ఉంటుంది.

| | |
|---|---|
| 1. వహ్వా! | Marvellous! మార్వలస్! |
| 2. శభాష్! | **Well done!** వెల్ డన్! |
| 3. అతి సుందరం! | Beautiful! బ్యూటిఫుల్! |
| 4. అరె! | Hey! హే! |
| 5. **అయ్యో!** | **Wow!** వావ్! |
| 6. ఓరి దేవుడా! | My/Oh God! మై/ఓ గాడ్! |
| 7. అద్భుతమైన పని! | Wonderful! వండర్‌ఫుల్! |
| 8. నిస్సంకోచంగా! | **Of course!** అఫ్ కోర్స్! |
| 9. దేవునికి కృతజ్ఞతలు! | **Thank God!** థ్యాంక్ గాడ్! |
| 10. దేవుని దయ! | By God's grace! బై గాడ్స్ గ్రేస్! |
| 11. దేవుడు నిన్ను ఆశీర్వదించుగాక! | May God bless you! మే గాడ్ బ్లెస్ యు! |
| 12. మీకు కూడా! | **Same to you!** సేమ్ టు యు! |
| 13. చాలా బాగుంది! | **Excellent!** ఎక్సెలెంట్! |
| 14. చాలా విచారించవలసిన విషయం! | **How sad!** హౌ శాడ్! |
| 15. చాలా సంతోషమైన విషయం! | That is a good news! దట్ ఈజ్ ఎ గుడ్ న్యూస్! |
| 16. ఎంత ఘన విజయం! | What a great victory! వాట్ ఎ గ్రేట్ విక్టరీ! |
| 17. అయ్యో, అదృష్టమా! | Good heavens! గుడ్ హెవన్స్! |
| 18. దయచేసి, కాస్త వినండి! | Hello! Listen! హలో, లిసన్! |
| 19. త్వరగా కానివ్వండి! | **Hurry up, please!** హర్రి అప్, ప్లీజ్! |
| 20. ఎంత భయంకరం! | How terrible! హౌ టెరిబుల్! |
| 21. ఎంత అవమానకరం! | How disgraceful! హౌ డిస్‌గ్రేస్‌ఫుల్! |
| 22. ఎంత అసంగతం! | How absurd! హౌ అబ్సర్డ్! |
| 23. ఎంత సాహసం అతనికి! | **How dare he!** హౌ డేర్ హి! |
| 24. ఎంత బాగుంది! | How sweet! హౌ స్వీట్! |
| 25. ఎంత అందమయింది! | How lovely! హౌ లవ్లీ! |
| 26. అలా చెప్పటానికి మీకెంత సాహసం! | How dare you say that! హౌ డేర్ యు సే దట్! |
| 27. ప్రియతమా! | Oh dear! ఓ డియర్! |

BookGanga.com

# 4 నాలుగవ రోజు
# th Day



### చిన్న చిన్న సంభాషణలు (Phrases)

ఇంగ్లీషులో వాక్యాలకు బదులు వాక్యాంశాలలో లేదా ఒకటి రెండు పదాలతోనే పూర్తి అర్థం వచ్చేలా వాడటం పరిపాటి. ఉదాహరణకు : **Yes, sir!** (ఎస్, సర్!), **No, sir !** (నో, సర్!) **Very good, sir!** (వెరి గుడ్, సర్!) మొ॥నవి. ఈ వాక్యాంశాలు చాలా వాడుకలో ఉన్నాయి. అందువల్ల ఆంగ్లము మాట్లాడాలని, అర్థం చేసుకోవాలని కోరుకునే ప్రతివ్యక్తికి వీటి వాడుకను గురించి తెలుసుకోవటం తప్పనిసరి. ఇవి చాల సులభమయిన వాక్యాలు. ఎందుకంటే వ్యాకరణ నియమాలు వీటికి అవసరం లేదు.

**A**

| | | |
|---|---|---|
| 1. | ఇప్పుడే వస్తున్నాను. | **Just coming.** జస్ట్ కమింగ్. |
| 2. | చాలా బాగుంది. | **Very well.** వెరి వెల్. |
| 3. | మంచిది/అలాగే. | **Fine.**/Very good. ఫైన్./వెరి గుడ్. |
| 4. | మీ ఇష్టం/మీ సంతోషం. | As you like./**As you please.** యాస్ యు లైక్./యాస్ యు ప్లీజ్. |
| 5. | ఇంతేనా? | **Anything else?** ఎనిథింగ్ ఎల్స్? |
| 6. | ఇక చాలు. | **That's enough.** దట్స్ ఇనఫ్. |
| 7. | ఈ సన్మానానికి ధన్యవాదాలు. | Thanks for this honour. థ్యాక్స్ ఫార్ దిస్ హానర్. |
| 8. | సరిగా ఉంది. | **O.K.** ఓ.కె. |
| 9. | ఎందుకు కాదు? | Why not? వై నాట్? |
| 10. | ఇసుమంత కూడా కాదు. | Not a bit. నాట్ ఎ బిట్. |
| 11. | జాగ్రత్త. | **Take care.** టేక్ కేర్. |
| 12. | రేపు కలుద్దాం. | **See you tomorrow.** సీ యు టుమారో. |
| 13. | హా! తప్పకుండా. | Yes, by all means! ఎస్, బై ఆల్ మీన్స్! |
| 14. | చాలా ఎక్కువయింది. | That is too much. దట్ ఈజ్ టూ మచ్. |
| 15. | అలాగేనండి. | **Yes, sir !** ఎస్, సార్! |
| 16. | కాదు, కానే కాదు. | No, not at all. నో, నాట్ ఎట్ ఆల్. |
| 17. | ఫరవాలేదు. | **Never mind./Doesn't matter.** నెవర్ మైండ్./డసన్ట్ మేటర్. |
| 18. | ఇంతే సంగతులు. | **Nothing else.** నథింగ్ ఎల్స్. |
| 19. | ఏమంత చెప్పుకోదగిన విషయం కాదు. | Nothing special. నథింగ్ స్పెషల్. |
| 20. | సుస్వాగతం! | **Welcome!** వెల్‌కమ్! |
| 21. | నమ్మకం/విశ్వాసం ఉంచండి. | **Rest assured.** రెస్ట్ అష్యూర్డ్. |
| 22. | చాలా రోజులనుంచి చూడలేదు. | Not seen since a long time. నాట్ సీన్ సిన్స్ ఎ లాంగ్ టైమ్. |
| 23. | సరె, వెళ్ళొస్తా! | Good bye! గుడ్ బై! |
| 24. | సరే వెళ్ళి రండి! | Bye bye! బై బై! |
| 25. | ఇసుమంత కూడా లేదు. | Not the least! నాట్ ది లీస్ట్! |

ఇవి చాలావరకు వాక్యాంశాలే గాని సంపూర్ణ వాక్యాలు కావు. కాని వీటిని సంపూర్ణ వాక్యాలకు బదులుగా ఉపయోగిస్తారు.

BookGanga.com

# 5 అయిదవ రోజు
# 5th Day



### వర్తమానకాలము (Present Tense)

ఆంగ్ల భాషలో వర్తమానకాలంలో క్రియను నాలుగు విధాలుగా విభజించారు : **Present Tense** (ప్రెజెంట్ టెన్స్) **1. Ram studies.** (రామ్ స్టడీస్). **2. Ram is studying** (రామ్ ఈజ్ స్టడీయింగ్). **3. Ram has studied.** (రామ్ హాస్ స్టడీడ్). **4. Ram has been studying since morning.** (రామ్ హాస్ బీన్ స్టడీయింగ్ సిన్స్ మార్నింగ్). రామ్ ఉదయం నుండి చదువుతున్నాడు. మొదటి వాక్యంలో క్రియ వర్తమానకాలానిదే అయినా కాల నిర్ధారణ లేదు. **Ram studies.** రామ్ చదువుతున్నాడు. **Ram is studying.** రెండవ వాక్యంలో వర్తమానకాలంలో "రామ్ చదువుతున్నాడు". **Ram has studied.** రామ్ చదివాడు - అంటే క్రియ జరిగిపోయింది. అయితే అధిక సమయం కాలేదు. నాలుగవ వాక్యంలో **Ram has been studying since morning** - అంటే క్రియ నిశ్చయంగా జరిగింది. వీటిని క్రమంగా **Present Indefinite, Present Continuous, Present Perfect** మరియు **Present Perfect Continuous** అంటారు.

**A**

### — Does/Do —

| | | |
|---|---|---|
| మనీష్ : | నీవు ఇంగ్లీషు చదువుతావా? | **Manish :** *Do* you study English? డూ యు స్టడీ ఇంగ్లీష్? |
| శ్యామ్ : | అవును, నేను ఇంగ్లీషు చదువుతాను. | **Shyam :** Yes, I *do*. ఎస్, ఐ డూ. |
| మనీష్ : | లతా, మీ ఇంటికి వస్తుందా? | **Manish :** *Does* Lata come to your house? డస్ లతా కమ్ టు యువర్ హౌస్? |
| శ్యామ్ : | అవును, అప్పుడప్పుడు వస్తుంది. | **Shyam :** Yes, she comes sometimes. ఎస్, షి కమ్స్ సమ్‌టైమ్స్. |
| మనీష్ : | ఇతర స్నేహితులు కూడా మీ దగ్గరకు వస్తారా? | **Manish :** *Do* other friends also come to you? డూ అదర్ ఫ్రెండ్స్ ఆల్సో కమ్ టు యు? |
| శ్యామ్ : | అవును, ఇతరులు కూడా వస్తారు. | **Shyam :** Yes, they *do*. ఎస్, దె డూ. |
| మనీష్ : | మీరు బొంబాయిలో వుంటున్నారా? | **Manish :** *Do* you stay in Mumbai? డూ యు స్టే ఇన్ ముంబై? |
| శ్యామ్ : | కాదు, నేను కలకత్తాలో ఉన్నాను. | **Shyam :** No, I stay in Kolkata. నో, ఐ స్టే ఇన్ కోల్‌కటా. |

BookGanga.com

**B**

### — Is/Are/Am —

| | |
|---|---|
| బాల : ఇదేనా నీకు కావలసిన పుస్తకం? | **Bala :** *Is* this the book you are looking for? ఈస్ దిస్ ది బుక్ యు ఆర్ లుకింగ్ ఫార్? |
| మధు : అవును, నాకు కావలసింది ఈ పుస్తకమే. | **Madhu :** Yes, this *is* it. ఎస్, దిస్ ఈస్ ఇట్. |
| బాల : రీటా సినిమా చూస్తున్నదా? | **Bala :** *Is* Rita watching a movie? ఈస్ రీటా వాచింగ్ ఎ మూవీ? |
| మధు : లేదు, ఆమె వీడియో గేమ్ ఆడుతోంది. | **Madhu :** No, she *is* playing a video game. నో, షి ఈస్ ప్లేయింగ్ ఎ వీడియో గేమ్. |

| | |
|---|---|
| బాల : ఇప్పుడు నీవు బజారుకు వెళ్ళటం లేదా? | **Bala :** *Are* you not going to market now? ఆర్ యు నాట్ గోయింగ్ టు మార్కెట్ నౌ? |
| మధు : లేదు, నేను వెళ్ళటం లేదు. | **Madhu :** No, I *am* not. నో, ఐ యామ్ నాట్. |
| బాల : మీ నాన్నగారు ప్రభుత్వోద్యోగా? | **Bala :** *Is* your father in government service? ఈస్ యువర్ ఫాదర్ ఇన్ గవర్నమెంట్ సర్వీస్? |
| మధు : కాదు, మా నాన్నగారు ఒక వ్యాపారి. | **Madhu :** No, he *is* a businessman. నో, హి ఈస్ ఎ బిజినస్‌మేన్. |
| బాల : మీ సోదరుడు ఏదయినా పరీక్షకు తయారవుతున్నాడా? | **Bala :** *Is* your brother preparing for some examination? ఈస్ యువర్ బ్రదర్ ప్రిపేరింగ్ ఫార్ సమ్ ఎగ్జామినేషన్? |
| మధు : అవును, ఐ.ఎ.ఎస్. పరీక్షకు తయారవుతున్నాడు. | **Madhu :** Yes, he *is* preparing for the I.A.S. examination. ఎస్, హి ఈస్ ప్రిపేరింగ్ ఫార్ ది ఐ.ఎ.ఎస్. ఎగ్జామినేషన్. |

## C

## — Has/Have —

| | |
|---|---|
| మోహన్: మీరు రాధకు ఏదయినా ఉత్తరం రాశారా? | **Mohan :** *Have* you written any letter to Radha? హావ్ యు రిటెన్ ఎని లెటర్ టు రాధా? |
| భాను : అవును, నేను రాశాను. | **Bhanu :** Yes, I *have*. ఎస్, ఐ హావ్. |
| మోహన్: ఆమె నీ ఉత్తరానికి జవాబు ఇచ్చిందా? | **Mohan :** *Has* she replied to your letter? హాస్ షి రిప్లైడ్ టు యువర్ లెటర్? |
| భాను : లేదు, ఆమె రాయలేదు. | **Bhanu :** No, she *hasn't*. నో, షి హాసన్ట్. |
| మోహన్: మీరు భోజనం చేశారా? | **Mohan :** *Have* you taken your meals? హావ్ యు టేకెన్ యువర్ మీల్స్? |
| భాను : లేదు, ఉదయం అల్పాహారం బాగా తీసుకున్నాను. | **Bhanu :** No, I had a heavy breakfast in the morning. నో, ఐ హాడ్ ఎ హెవీ బ్రేక్‌ఫాస్ట్ ఇన్ ది మార్నింగ్. |
| మోహన్: మీరు వాళ్ళింటికి వెళ్ళారా? | **Mohan :** Did you go to his place? డిడ్ యు గో టు హిస్ ప్లేస్? |
| భాను : లేదు, ఇకమీదే వెళ్ళాలి. | **Bhanu :** No, I *have* yet to go. నో, ఐ హావ్ యట్ టు గో. |

## D

## — Has been/Have been —

| | |
|---|---|
| శ్యామ్: నీవు ఉదయంనుండి ఏమి చేస్తున్నావు? | **Shyam :** What have you been doing since morning? వాట్ హావ్ యు బీన్ డూయింగ్ సిన్స్ మార్నింగ్? |
| గోపాల్: నేను ఉదయం నుండి ఈ పుస్తకం చదువుతున్నాను. | **Gopal :** *I have been* reading this book. ఐ హావ్ బీన్ రీడింగ్ దిస్ బుక్. |
| శ్యామ్: నిన్నటి నుండి ఇక్కడ కూడా వర్షం కురుస్తోందా? | **Shyam :** *Has* it *been* raining here also since yesterday? హాస్ ఇట్ బీన్ రెయినింగ్ హియర్ ఆల్సో సిన్స్ యస్టర్‌డే? |
| గోపాల్: కురుస్తోంది, కాని మధ్య మధ్యలో తెరపిస్తోంది. | **Gopal :** Yes, it *has been*, but not continuously. ఎస్, ఇట్ హాస్ బీన్, బట్ నాట్ కంటిన్యూయస్‌లీ. |
| శ్యామ్: నీళ్ళు ఎక్కువ సేపటి నుండి కాగుతున్నాయా? | **Shyam :** *Has* the water been boiling for long? హాస్ ది వాటర్ బీన్ బాయిలింగ్ ఫార్ లాంగ్? |

# 6 ఆరవ రోజు
# 6th Day



**భూతకాలము (Past Tense)**

ఆంగ్ల భాషలో భూతకాలాన్ని తెలిపే క్రియను కూడా వర్తమానకాలములో వలె నాలుగు విధాలుగా విభజించారు : **1. Ram studied.** (రామ్ స్టడీడ్), **2. Ram was studying.** (రామ్ వాస్ స్టడీయింగ్). **3. Ram had studied.** (రామ్ హాడ్ స్టడీడ్). **4. Ram had been studying since morning.** (రామ్ హాడ్ బీన్ సిటడీయింగ్ సిన్స్ మార్నింగ్). అంటే వరుసగా రామ్ చదివాడు, రామ్ అప్పుడు చదువుతున్నాడు, రామ్ చదివేసాడు, రామ్ ప్రొద్దుటినుండి చదువుతున్నాడు. **Ram studied** — రామ్ చదివాడు అంటే క్రియ పూర్తయిందని, అయితే అది ఎప్పుడు జరిగింది కచ్చితంగా తెలియదని అర్థం. **(Past Indefinite); Ram was studying** — రామ్ అప్పుడు చదువుతున్నాడు. అంటే, క్రియ కొనసాగింది కాని సమాప్తం కాలేదు. **(Past continuous); Ram had studied** — రామ్ చదివేశాడు. అంటే క్రియ చాలా ముందే పూర్తయింది. **(Past Perfect); Ram had been studying since morning** — (రామ్ ప్రొద్దుటి నుంచి చదువుతున్నాడు, అంటే ఇక్కడ క్రియ ఒక నిశ్చిత కాలంలో నడుస్తోంది **(Past Perfect Continuous).**

**E**

## — Did —

| | |
|---|---|
| **అధ్యాపకురాలు :** నిన్న నీవు త్వరగా నిద్ర లేచావా? | **Teacher :** *Did* you get up early yesterday?<br>డిడ్ యు గెట్ అప్ ఎర్లీ యస్టర్‌డే? |
| **ఉమ :** అవును మేడం, నిన్న నేను త్వరగా లేచాను. | **Uma :** Yes madam, I *did.* ఎస్ మేడం, ఐ డిడ్. |
| **అధ్యాపకురాలు :** నీవు నిన్న రొట్టె, వెన్న తిన్నావా? | **Teacher :** *Did* you have bread and butter?<br>డిడ్ యు హావ్ బ్రెడ్ అండ్ బటర్? |
| **ఉమ :** అవును మేడం, తిన్నాను. | **Uma :** Yes madam, I *did* have. ఎస్ మేడం, ఐ డిడ్ హావ్. |
| **అధ్యాపకురాలు :** రజని మధ్యాహ్నం మీ ఇంటికి వచ్చిందా? | **Teacher :** *Did* Rajni come to you at noon?<br>డిడ్ రజని కమ్ టు యు ఎట్ నూన్? |
| **ఉమ :** లేదండి, ఆమె రాలేదు. | **Uma :** No, she *didn't.* నో, షి డిడెన్ట్. |
| **అధ్యాపకురాలు :** ఈ వ్యాసం రాత్రి రాశావా? | **Teacher :** *Did* you write this essay at night?<br>డిడ్ యు రైట్ దిస్ ఎస్సే ఎట్ నైట్? |
| **ఉమ :** నేను రాయలేదు, నా సోదరుడు రాశాడు. | **Uma :** No, I *didn't,* my brother did.<br>నో, ఐ డిడెన్ట్, మై బ్రదర్ డిడ్. |
| **అధ్యాపకురాలు :** నువ్వు పాఠశాలకు వచ్చే ముందు నీ పడకను సరి చేసావా? | **Teacher :** *Did* you make your bed before coming to school?<br>డిడ్ యు మేక్ యువర్ బెడ్ బిఫోర్ కమింగ్ టు స్కూల్? |
| **ఉమ :** అవును మేడమ్, నేను చేసాను. | **Uma :** Yes madam, I *did.* ఎస్ మేడమ్, ఐ డిడ్. |
| **అధ్యాపకురాలు :** నిన్న నీ పాఠాన్ని గుర్తు చేసుకున్నావా? | **Teacher :** *Did* you learn your lesson yesterday?<br>డిడ్ యు లెర్న్ యువర్ లెసన్ యస్టర్‌డే? |
| **ఉమ :** లేదు, నేను చేయలేదు. | **Uma :** No, I *didn't.* నో, ఐ డిడెన్ట్. |

**F**

## — Was/Were —

| | |
|---|---|
| **అధ్యాపకుడు:** నిన్న నువ్వు మార్కెట్‌కు వెళ్ళావా? | **Teacher :** *Were* you out shopping yesterday?<br>వర్ యు ఔట్ షాపింగ్ యస్టర్‌డే? |
| **రమేష్ :** అవునండి, నేను మార్కెట్‌కు వెళ్ళాను. | **Ramesh :** Yes sir, I *was.* ఎస్ సర్, ఐ వాస్. |
| **అధ్యాపకుడు:** నువ్వు నడుస్తూ పుస్తకాన్ని చదవటంలేదూ? | **Teacher :** *Were* you not reading a book while walking?<br>వర్ యు నాట్ రీడింగ్ ఎ బుక్ వైల్ వాకింగ్? |
| **రమేష్ :** అవునండి, చదువుతున్నాను. | **Ramesh :** Yes sir, I *was.* ఎస్ సర్, ఐ వాస్. |
| **అధ్యాపకుడు:** రమా కూడా నడుస్తూ పుస్తకం చదివిందా? | **Teacher :** *Was* Rama also reading while walking?<br>వాస్ రమా ఆల్సో రీడింగ్ వైల్ వాకింగ్? |
| **రమేష్ :** లేదు, ఆమె వింటూ వచ్చింది. | **Ramesh :** No, she *was* just listening. నో, షి వాస్ జస్ట్ లిసనింగ్. |
| **అధ్యాపకుడు:** మీ ఇంట్లో మీ అత్తగారు పాటలు పాడుతుంటారా? | **Teacher :** *Was* your aunt singing at your house?<br>వాస్ యువర్ ఆంట్ సింగింగ్ ఎట్ యువర్ హౌస్? |
| **రమేష్ :** కాదండి, పాట పాడింది మా చెల్లెలు. | **Ramesh :** No, it *was* my sister. నో, ఇట్ వాస్ మై సిస్టర్. |
| **అధ్యాపకుడు:** నువ్వు పేపరు చదువుతున్నావా? | **Radha :** *Were* you reading the newspaper?<br>వర్ యు రీడింగ్ ది న్యూస్‌పేపర్? |
| **రమేష్ :** అవును, చదువుతున్నాను. | **Sudha :** Yes, I *was.* ఎస్, ఐ వాస్. |

BookGanga.com

**G**

## — Had —

| | |
|---|---|
| కమల : నిన్న నువ్వు సినిమాకు వెళ్ళలేదా? | **Kamal :** *Had* you not gone to the cinema?<br>హాడ్ యు నాట్ గాన్ టు ద సినిమా? |
| విమల : లేదు, నేను వెళ్ళలేదు. | **Vimal :** No, I *had* not. నో, ఐ హాడ్ నాట్. |
| రామ : ఏమిటి కొట్టు మూసేసాడా? | **Rama :** *Had* he closed the shop? హాడ్ హి క్లోస్డ్ ది షాప్? |
| రాధ : అవును, అతను కొట్టు మూసేసాడు. | **Radha :** Yes, he *had.* ఎస్, హి హాడ్. |
| రామ : నిన్నటిదాకా అతను నిన్ను కలుసుకో లేదా? | **Ram :** *Had* he not met you till yesterday?<br>హాడ్ హి నాట్ మెట్ యు టిల్ యస్టర్‌డే? |
| శ్యామ : లేదు, కలుసుకోలేదు. | **Shyam :** No, he *hadn't.* నో, హి హడన్ట్. |
| రామన్ : నీవు నిన్న ఆటకు వెళ్ళలేదా? | **Raman :** *Had* you not gone to play yesterday?<br>హాడ్ యు నాట్ గాన్ టు ప్లే యస్టర్‌డే? |
| సుధీర్ : లేదు, నిన్న నేను ఆటలకు వెళ్ళలేదు. | **Sudhir :** No, I *had* not. నో, ఐ హాడ్ నాట్. |
| సచిన్ : ఇంతకు ముందు రోహిత్‌ను ఎక్కడైనా కలిశావా? | **Sachin :** *Had* you met Rohit anywhere before?<br>హాడ్ యు మెట్ రోహిత్ ఎనివేర్ బిఫోర్? |
| అనుజ్ : చూసాను, నేను రెండు సంవత్సరాల క్రితం సిమ్లాలో కలిశాను. | **Anuj :** Yes, I *had* met him in Shimla two years ago.<br>ఎస్, ఐ హాడ్ మెట్ హిమ్ ఇన్ సిమ్లా టూ ఇయర్స్ ఎగో. |
| నీరజ్ : నువ్వు రైలు స్టేషన్‌కు వెళ్ళక ముందే రైలు వెళ్ళిపోయిందా? | **Neeraj :** *Had* the train left before you reached the station?<br>హాడ్ ది ట్రైన్ లెఫ్ట్ బిఫోర్ యు రీచ్‌డ్ ది స్టేషన్? |
| సౌరభ్ : అవును, వెళ్ళి పోయింది. | **Saurabh :** Yes, it *had.* ఎస్, ఇట్ హాడ్. |

# 7 ఏడవ రోజు
# th Day



### భవిష్యత్కాలము (Future Tense)

భవిష్యత్కాలంలోని క్రియలు కూడా అంగ్లంలో నాలుగు రకాలుగా ఉంటాయి. **1. Ram will study.** (రామ్ విల్ స్టడీ). **2. Ram will be studying.** (రామ్ విల్ బి స్టడీయింగ్). **3. Ram will have studied.** (రామ్ విల్ హావ్ స్టడీడ్). **4. Ram will have been studying since morning.** (రామ్ విల్ హావ్ బీన్ స్టడీయింగ్ సిన్స్ మార్నింగ్). వర్తమానకాలం, భూతకాలం, భవిష్యత్‌కాలం లాగే వీటిని క్రమంగా : **Future Indefinite, Future Continuous, Future Perfect** మరియు **Future Perfect Continuous** అని అంటారు.

**I**

## — Will/Shall —

| | | |
|---|---|---|
| గోవింద్ : | నీవు ఆట ఆడతావా? | **Govind :** *Will* you play? విల్ యు ప్లే? |
| రామ్ : | లేదు, నేను ఆడను. | **Ram :** No, I *won't.* నో, ఐ వోన్ట్. |
| గోవింద్ : | నువ్వు రేపు వస్తావా? | **Govind :** *Will* you come tomorrow? విల్ యు కమ్ టుమారో? |
| రామ్ : | అవును, వస్తాను. | **Ram :** Yes, I *will.* ఎస్, ఐ విల్. |
| గోవింద్ : | రాత్రికి నువ్వు ఇక్కడే ఉంటావా? | **Govind :** *Will* you stay here tonight? విల్ యు స్టే హియర్ టునైట్? |
| రామ్ : | లేదు, నేను తిరిగి వెళ్ళిపోతాను. | **Ram :** No, *I'll* go back. నో, ఐ'ల్ గో బాక్. |
| గోవింద్ : | నువ్వు శుక్రవారం రాజాను కలుస్తావా? | **Govind :** *Will* you see Raja on Friday? విల్ యు సీ రాజా ఆన్ ఫ్రైడే? |
| రామ్ : | లేదు, నేను ఇంటిదగ్గర నీ కోసం ఎదురు చూస్తుంటాను. | **Ram :** No, *I'll* wait for you at home. నో, ఐ'ల్ వెయిట్ ఫర్ యు ఎట్ హోమ్. |

**J**

## — Will be/Shall be —

| | | |
|---|---|---|
| అమితాబ్ : | రేపు ఈ సమయానికి నీవు రైల్లో ఉంటావా? | **Amitabh :** *Will* you *be* in the train at this time tomorrow? విల్ యు బి ఇన్ ది ట్రైన్ ఎట్ దిస్ టైమ్ టుమారో? |
| రాకేశ్ : | అవును, ఈ సమయానికి నేను కాన్పూరుకు దగ్గరవుతుంటాను. | **Rakesh :** Yes, *I'll be* about to reach Kanpur at this time tomorrow. ఎస్, ఐ'ల్ బి అబౌట్ టు రీచ్ కాన్‌పూర్ ఎట్ దిస్ టైమ్ టుమారో. |
| అమితాబ్ : | రేపు ఈ సమయానికి మనం మాచ్ ఆడుతూ ఉంటామా? | **Amitabh :** *Shall* we not *be* playing a match at this time tomorrow? షల్ వుయ్ నాట్ బి ప్లేయింగ్ ఎ మాచ్ ఎట్ దిస్ టైమ్ టుమారో? |
| రాకేశ్ : | అవును, ఆడుతుంటాము. | **Rakesh :** Yes, we *will be.* ఎస్, వుయ్ విల్ బి. |
| అమితాబ్ : | మనం తరచూ సిమ్లాకు వస్తూ ఉండలేమా? | **Amitabh :** *Shall* we *be* coming to Shimla again and again? షల్ వుయ్ బి కమింగ్ టు సిమ్లా ఎగైన్ అండ్ ఎగైన్? |
| రాకేశ్ : | లేదు, రాము. | **Rakesh :** No, we *won't be.* నో, వుయ్ వోన్ట్ బి. |

BookGanga.com

# 8 ఎనిమిదవ రోజు
# 8th Day



**కొన్ని ముఖ్యమైన సహాయక క్రియలు (Some Important Helping Verbs)**
**Can, Could, May, Might, Must/Ought (to), Should/Would**

ఇప్పటివరకు మూడు కాలాల (**Tenses**) క్రియలను అభ్యాసం చేశారు. అందులో కూడా సహాయక క్రియల (**Special Verbs** అంటే **Helping Verbs**) తోడ్పాటు పొందారు. పదండి, ఇప్పుడు మరి కొన్ని సహాయక క్రియలను అభ్యసిద్దాము. **Can** (కెన్) మరియు **May** (మే) కూడా సహాయక క్రియలే. అంటే, 'చేయగలగటం'లో అర్థ భేదాలున్నాయి. ఈ క్రింది వాక్యాలను మీరు శ్రద్ధగా పరిశీలిస్తే దీనిని స్వయంగా గ్రహించగలుగుతారు. **'Could', Might** అన్నవి **Can, May** అనే పదాలకు, **Should, Would** అనే పదాలు క్రమంగా భూతకాలం రూపాలు. వీటి ప్రయోగాలను చూచి వీటిలోని భేదాన్ని గుర్తించి అభ్యసించండి.

## — Can —

| | |
|---|---|
| రజని : నీవు సితార్ వాయించగలవా? | **Rajni :** *Can* you play sitar? కెన్ యు ప్లే సితార్? |
| శశి : అవును, నేను పిల్లనగ్రోవి కూడా వాయించగలను. | **Shashi :** Yes, I *can* play the flute as well. ఎస్, ఐ కెన్ ప్లే ది ఫ్లూట్ యాస్ వెల్. |
| రజని : నువ్వు నా పుస్తకాలు తిరిగి ఇస్తావా? | **Rajni :** *Can* you return my books? కెన్ యు రిటర్న్ మై బుక్స్? |
| శశి : లేదు, వాటిని ఇప్పుడే తిరిగి ఇవ్వలేను. | **Shashi :** No, I *can't* return them yet. నో, ఐ కాన్ట్ రిటర్న్ దెమ్ యెట్. |
| రజని : నీవు సంస్కృతం చదవగలవా? | **Rajni :** *Can* you read Sanskrit? కెన్ యు రీడ్ సంస్కృత్? |
| శశి : అవును, చదవగలను. | **Shashi :** Yes, I *can.* ఎస్, ఐ కెన్. |

BookGanga.com

## — May —

| | |
|---|---|
| విద్యార్థి : నేను లోపలికి రావచ్చా? | **Student :** *May* I come in, sir? మే ఐ కమ్ ఇన్ సర్? |
| అధ్యాపకుడు : ఆఁ, రావచ్చు. | **Teacher :** Yes, you *may.* ఎస్, యు మే. |
| విద్యార్థి : నేను బాలల సభకు హాజరు కావచ్చునాండి? | **Student :** *May* I attend Bal Sabha, sir? మే ఐ అటెండ్ బాల్ సభా, సర్? |
| అధ్యాపకుడు : అవశ్యం/సంతోషంగా. | **Teacher :** Yes, with great pleasure/of course. ఎస్, విత్ గ్రేట్ ప్లెజర్/ఆఫ్ కోర్స్. |
| విద్యార్థి : నేను సురేష్ వెంట వెళ్ళచ్చాండి? | **Student :** Sir, *may* I accompany Suresh? సర్, మే ఐ ఎకంపెనీ సురేష్? |
| అధ్యాపకుడు : వీల్లేదు, ముందు నీ పని పూర్తి చేస్తే మంచిది. | **Teacher :** No. You better finish your work first. నో, యు బెటర్ ఫినిష్ యువర్ వర్క్ ఫస్ట్. |

## — Could —

| | |
|---|---|
| రాజు : ఈ పని నీవు ఒకడివే చేయగలవా? | **Raju :** *Could* you do this work alone? కుడ్ యు డూ దిస్ వర్క్ అలోన్? |
| సురేష్ : లేదు, దాన్ని ఒంటిగా చేయలేను. | **Suresh :** No, I *couldn't.* నో, ఐ కుడన్ట్. |

# 9 తొమ్మిదవ రోజు
# th Day



## ఆజ్ఞా వాచక మరియు ప్రార్థనా వాక్యాలు (Sentences of Order and Request)

క్రింద కొన్ని ఆజ్ఞలు, ప్రార్థనా వాచక వాక్యాలు ఉన్నాయి. వీటిని ఆజ్ఞావాచక వాక్యాలు అంటే **imperative mood** లోని వాక్యాలు అని అంటారు. సరయిన 'మూడ్' (Mood) లో ఏ 'టెన్స్' (Tense) అక్కరలేదు. క్రియా (Verb) పదాల రూపముతోనే వాక్యము రూపొందుతుంది. వీటిని చాలా సులభంగా అభ్యాసం చేయవచ్చు.

### ఆజ్ఞా వాచక క్రియలు (Imperative Mood)

**A**

| | | |
|---|---|---|
| 1. | ముందు చూడండి. | Look ahead. లుక్ ఎహెడ్. |
| 2. | ముందుకు సాగండి. | Go ahead. గో ఎహెడ్. |
| 3. | నిదానంగా తోలండి. | Drive slowly. డ్రైవ్ స్లోలీ. |
| 4. | నీ పని నీవు చూసుకో. | Mind your own business. మైండ్ యువర్ ఓన్ బిజినెస్. |
| 5. | వెనక్కు వెళ్ళు. | Go back. గో బాక్. |
| 6. | అతన్ని/ఆమెను జాగ్రత్తగా చూసుకో. | Take care of him/her. టేక్ కేర్ ఆఫ్ హిమ్/హర్. |
| 7. | కాస్త విను. | Just listen. జస్ట్ లిసన్. |
| 8. | త్వరగా రా. | Come soon. కమ్ సూన్. |
| 9. | నన్ను చూడనీ. | Let me see. లెట్ మీ సీ. |
| 10. | తయారవు. | Be ready. బి రెడీ. |
| 11. | ఒక ప్రక్కకు వెళ్ళు. | Move aside. మూవ్ ఎసైడ్. |
| 12. | ఆలోచించి మాట్లాడు. | Think before you speak. థింక్ బిఫోర్ యు స్పీక్. |
| 13. | తప్పకుండా రా. | Do come. డూ కమ్. |

**B**

| | | |
|---|---|---|
| 14. | అతని/ఆమె గురించి నాకు తెలియజేయి. | Inform me about her/him. ఇన్‌ఫామ్ మి అబౌట్ హర్/హిమ్. |
| 15. | పరాచకాలాడవద్దు. | Don't cut jokes. డోన్ట్ కట్ జోక్స్. |
| 16. | అసంగతంగా మాట్లాడవద్దు. | Don't talk nonsense. డోన్ట్ టాక్ నాన్‌సెన్స్. |
| 17. | ఏమనుకోవద్దు. | **Never mind.** నెవర్ మైండ్. |
| 18. | నన్ను ఒంటరిగా విడిచిపెట్టు. | **Leave me alone.** లీవ్ మి ఎలోన్. |
| 19. | వెళ్ళనీ. | **Let it be.** లెట్ ఇట్ బి. |
| 20. | కాస్త గమనించు. | Have a heart. హావ్ ఎ హార్ట్. |
| 21. | కాస్త ఆగు/నిలువు. | **Hold on.** హోల్డ్ ఆన్. |

BookGanga.com